మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

బంద్ సంపూర్ణం ప్రశాంతం.. ప్రజలంతా అయోమయం..

కొండపాక, అక్టోబరు 18, ప్రభాతవార్త:
బిసికులాలకు 42శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమిస్తామని బిసిసంఘాల రాష్ట్ర జెఎసి పిలుపుమేరకు శనివారం నిర్వహించిన బంద్ కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. విద్యాసంస్థలు, వ్యాపార వాణిజ్యసంస్థలు తమషాపులనుమూసి, బంద్‌కు మద్దతుతెలిపాయి. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం పార్టీలు తమ మద్దతును ప్రకటించి బంద్‌లో పాల్గొన్నాయి. బిసిసంఘాలు ఏపార్టీ మీద వ్యతిరేకతతో బంద్ ప్రకటించి, పాటించాయో ప్రజలకు అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. కొన్నిచోట్ల ఆధిపత్య కులసంఘాల నాయకులు కూడా బంద్‌లో పాల్గొన్నాయి. అందరు బంద్‌కు మద్దతుప్రకటించడంతో అసలు బంద్ ఎందుకుపాటిస్తున్నట్లో అని ప్రజలు అయోమయంలో పడిపోయారు. కాంగ్రెస్‌ప్రభుత్వం తన సంపూర్ణమద్దతును ప్రకటిస్తూ ఆర్టీసి బస్సులనునడపకుండా ఎక్కడిబస్సులను అక్కడే ఆపేయటంతో ఇతరప్రాంతాలకు తప్పనిసరిగా వెళ్లాల్సినవారు ప్రైవేట్‌వాహనాలను ఆశ్రయించడంతో వారు ఎక్కువ మొత్తంలో చార్జీలు వసూలు చేశారు. ఎస్సై పండుగ శ్రీనివాస్, సిఐ లతీఫ్ ఆధ్వర్యంలో, సిఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరుగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేశారు.

మంజీరానదీ తీరంలో లోకచంద్ర మృతదేహం

చౌటకూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:
మండలపరిధిలోని శివంపేట గ్రామశివారులోని మంజీరానది వంతెనపైనుంచిదూకి ఆత్మహత్య చేసుకున్న అల్లె లోకచంద్ర మృతదేహం గల్లంతైన 18రోజుల తర్వాత దొరికింది. జోగిపేట పట్టణానికి చెందిన అల్లె లోకచంద్ర(31) క్లింకార యూట్యూబ్ ఛానల్‌కు సిఈఓగా పనిచేస్తూ స్థిరాస్తి వ్యాపారం, లాడ్జీల నిర్వహణచేస్తూ ఉండగా వెండికోల్ గ్రామానికి చెందిన సిరిపురం లక్ష్మణ్ సెప్టెంబరు 28న లాడ్జీలో అనుమానాస్పద మృతివిషయంలో పోలీసులు అల్లె లోకచంద్రను ప్రత్యక్షసాక్షిగా పేర్కొంటూ కేసు నమోదుచేసి వేధింపులకు గురిచేస్తుండటంతో ఆత్మహత్యచేసుకున్న లోకచంద్రకోసం గాలించినా ప్రయోజనం లేకుండాపోగా, 18రోజుల అనంతరం లోకచంద్ర మృతదేహాన్ని మత్స్యకారులు కనుగొన్నారు. లోకచంద్ర కుటుంబసభ్యులకు సమాచారం అందించగా సంఘటన స్థలంలో మృతదేహానికి ఉన్న కడియం, గడియారం ఆధారంగా లోకచంద్రదిగా గుర్తించారు. మృతదేహానికి సంఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. మరోకేసులో శివంపేట గ్రామానికి చెందిన బుడోల్ల మల్లేశం జీవితంపై విరక్తిచెంది ఈ నెల 8న నదిలోదూకి గల్లంతయిన విషయం పాఠకులకు తెలిసిందే. మల్లేశం గల్లంతయి 11రోజులు గడుస్తున్నా నేటికీ ఆచూకీ లభించలేదు.

బిసి రిజర్వేషన్లకు రామాయంపేట సంపూర్ణ బంద్

✷అఖిలపక్ష నాయకులు, కులసంఘాలతో భారీ ర్యాలీ ✷బంద్‌కు మద్దతుగా పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

రామాయంపేట పట్టణం సంపూర్ణ బంద్ దృశ్యం

బంద్‌కు మద్దతు పలుకుతూ శిబిరం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

రామాయంపేట/రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 18, ప్రభాతవార్త:
బిసి రిజర్వేషన్ 42శాతం సాధనకు తెలంగాణ బిసి జెఎసి పిలుపుమేరకు మెదక్‌జిల్లా బిసిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహించిన బంద్ ఫర్ జస్టిస్ సంపూర్ణంగా విజయవంతమైంది. రామాయంపేట పట్టణంలో బంద్‌కు ప్రజలతో పాటు వివిధ వృత్తి, వ్యాపార, వాణిజ్య, కులసంఘాలు పూర్తిమద్దతు తెలిపాయి. పట్టణంలో భారీర్యాలీ నిర్వహించిన అనంతరం మెదక్ చౌరస్తా ధర్నా చౌక్ వద్ద శిబిరం ఏర్పాటు చేసి పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పాల్గొని బిసి రిజర్వేషన్లకు మద్దతుతెలుపుతూ బంద్ విజయానికి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ, రాష్ట్రప్రభుత్వం ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాలకు, బిసిలకు అండగా ఉంటుందన్నారు. అన్నివర్గాలకున్యాయం చేస్తామన్నారు. బిసి సంక్షేమసంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారాం మాట్లాడుతూ ప్రతి కులసంఘం, వాణిజ్యసంఘం, యువజనసంఘం సమగ్రంగా పాలుపంచుకోవడంతో మెదక్ జిల్లా బంద్ 100 శాతం విజయవంతంగా ముగిసిందని తెలిపారు. కార్యక్రమంలో ఆయాపార్టీలకు చెందిన నాయకులు, కులసంఘాలపెద్దలు, చౌదరి సుప్రభాతరావు, సరాపు యాదగిరి, పల్లె రామచంద్రం గౌడ్, పల్లె జితేందర్‌గౌడ్, జిల్లా బిసి జెఎసి చైర్మన్ పట్నం చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి సుంకోజు దామోదర్‌చారి, జిల్లా యూత్ అధ్యక్షుడు పోచమ్మల గణేష్, వెలుముల సిద్ధరాములు, రాగి రాములు, మర్కు దత్తుసగర, మాసాయిపేట మల్లేశం, పాతూరి రాజు, భూమా కిషన్, రెడ్డమైన నరేష్, అల్లాడి వెంకటేష్, రేవెల్లి వినయ్ సాగర్, జొన్నల బాలు, జిల్లా ఉపాధ్యక్షుడు చింతల శేఖర్, ధర్మారం అధ్యక్షుడు పిట్ల శ్రీశైలం, పోచమ్మల అశ్వినిశ్రీనివాస్, పుట్టి రాజు, మానగల రామకృష్ణయ్య, జయరాములు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నార్సింగి, నిజాంపేట మండలాల్లో ప్రశాంతం...
బంధుకు అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చిన నేపథ్యంలో రామాయంపేట మండలంతోపాటు నిజాంపేట, నార్సింగి మండలాల్లో బిసిసంఘాల ఆధ్వర్యంలో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో తలపెట్టిన బందు విజయవంతమైంది. నార్సింగిమండలకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొని, బిసి సంఘాలకు పూర్తిమద్దతు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యాదగిరియాదవ్, కండ్లకొయ్య యాదగిరి, బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైలారం బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వం బిసి వర్గాల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తుందని, 42శాతం రిజర్వేషన్ సాధన దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈసందర్భంగా జరిగిన ర్యాలీలో పెద్ద ఎత్తున బిసి సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సిఎంకు ఆహ్వానం పలికిన ఎమ్మెల్సీ దంపతులు

సిఎం రేవంత్‌రెడ్డికి వివాహ ఆహ్వానపత్రికను అందచేస్తున్న ఎమ్మెల్సీ దంపతులు

రామచంద్రాపురం, అక్టోబరు 18, ప్రభాతవార్త:
ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డిలు శనివారం సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని తమకుమారుడి వివాహానికి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానిస్తూ ఆహ్వానపత్రికను అందచేశారు. వివాహానికి హాజరవుతానని సిఎం హామీచేసినట్లు ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు.

నిరుపేద రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

కొమురవెల్లి ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

కొమురవెల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీచేశారు. ఓపి రిజిస్టర్లు, మందుల ధృవీకరణ రిజిస్టర్లు పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరాతీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్యసేవలు అందించడానికి అవసరమైన అన్ని వైద్యపరికరాలు, మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యసేవలు అందించి మన్ననలు పొందాలన్నారు.

ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ-సీజ్

సంగారెడ్డిలో ప్రయివేటు ఆసుపత్రిని తనిఖీచేస్తున్న రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రయివేటు ఆసుపత్రలను గత రెండురోజులుగా రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందసభ్యులు తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని వెల్నెస్, ఎస్‌వి, సన్‌రైస్, కీర్తి ఆసుపత్రులతోపాటు లలిత ఫెర్టిలిటీ ఆండ్ లాప్రోస్కోపీ సెంటర్‌లను తనిఖీచేశారు. ఆసుపత్రులకు సంబంధించిన అనుమతులు, చార్జెస్ లిస్ట్, స్టాఫ్ క్వాలిఫికేషన్ పత్రాలను, వివిధ రికార్డులను పరిశీలించారు. కీర్తి ఆసుపత్రి, లలిత ఫెర్టిలిటీ ఆండ్ లాప్రోస్కోపీ సెంటర్‌ను పరిశీలించిన సందర్భంగా స్కానింగ్‌సెంటర్‌కు సంబంధించిన రికార్డులను డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయానికి, ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయనందున స్కానింగ్ సెంటర్‌ను సీజ్‌చేశారు. జిల్లా కమిటీ నిర్ణయం మేరకు స్కానింగ్‌సెంటర్‌కు జరిమానా విధించి తగుచర్యలు తీసుకోవడం జరగుతుందని బృందం బాధ్యులు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు.

ప్రధానోపాధ్యాయుడి నుండి డబ్బులు లాక్కున్న కేసును ఛేదించిన పోలీసులు

వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ నరేందర్‌గౌడ్, సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి

నర్సాపూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
ఓ ప్రధానోపాధ్యాయుడిని ఆటోలో ఎక్కించుకొని, బెదిరించి నగదు దోచుకున్న కేసును నర్సాపూర్ పోలీసులు 48 గంటల్లో చేధించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను తూప్రాన్ డిఎస్పీ నరేందర్‌గౌడ్, సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డితో కలిసి శనివారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా డిఎస్పీ నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం, శివంపేటకు చెందిన ఉప్పరి సాయికుమార్, గొలుసుల కుమార్, కొల్చారం మండలం రంగంపేటకు చెందిన దారగుల్ల అనిల్ గతంలో దొంగతనాలకు పాల్పడి పలుమార్లు జైలుకు వెళ్ళిరావడం జరిగింది తెలిపారు. ఈమేరకు సాయికుమార్ పై 14కేసులు, కుమార్‌పై 6కేసులు, అనిల్‌పై 8కేసులు గతంలోనే నమోదుకావడం జరిగిందన్నారు. కాగా జూన్ నెలలో వీరు ముగ్గురితోపాటు మరో ఇద్దరు ఓటీమ్‌గా ఏర్పడి దొంగతనాలకు అలవాటుపడి పెద్దమొత్తంలో దొంగతనంచేద్దామని నిర్ణయించుకున్నారు. నవీన్ అనేవ్యక్తికి (పాతనేరస్థుడు) సంబంధించిన ఆటోను తీసుకొని ఈనెల 16వ తేదీన కొల్చారం మండల కేంద్రంలోని బస్టాండ్‌వద్ద తుంగని కిష్టయ్య అనే ప్రధానోపాధ్యాయుడిని ఆటోలో ఎక్కించుకొని నర్సాపూర్ సమీపంలోని తూప్రాన్ మార్గంలోగల ఓ కుంట వద్దకు తీసుకెళ్లి అతనిని చేతులతో కొట్టి, కత్తి చూపించి, చంపేస్తామని బేదిరించి అతనివద్ద పర్సులోగల రూ.1200, మొబైల్ ఫోను ఎత్తుకెళ్ళారని తెలిపారు. కాగా పర్సును, కత్తిని కొద్దిదూరంలో ఓపొదల్లో పడేసి, దొంగలించిన డబ్బులను పంచుకున్నారు. బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసును వేగవంతం చేశారు. సిసి కెమెరాల ఆధారంగా, సాంకేతిక ఆధారాలతో సంగారెడ్డి జిల్లా, పుల్కల్ మండలం, శివంపేట్‌లో వీరిని పోలీసులు గుర్తించి శనివారం ఉదయం అదుపులోకి తీసుకోవడం జరిగింది. 48గంటల్లోనే కేసును చేధించిన సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డిని పోలీస్ సిబ్బంది శ్రీకాంత్, ఉపేందర్, సురేశ్‌లను డిఎస్పీ నరేందర్‌గౌడ్ అభినందించారు. నేరస్థులపై పలురకాల సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని డిఎస్పీ వెల్లడించారు.

రైతులు దళారులను నమ్మి మోసపోకండి

-సిసిఐకే నేరుగా పత్తి విక్రయించండి
-కొనుగోలు సెంటర్‌లను సద్వినియోగం చేసుకోండి
-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

బర్దీపూర్‌లో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

టేక్మాల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
పత్తి కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతుధర పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. టేక్మాల్ మండలంలోని బర్దిపూర్‌లో పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో మొత్తం 25939 మంది రైతులు ద్వారా 34903 ఎకరాల్లో పత్తిసాగు అయ్యిందని అంచనా వేశార న్నారు. జిల్లాలో సిద్ధార్థ జిన్నింగ్ మిల్ పాపన్నపేట్‌లో పత్తి కొనుగోలుకేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు. పత్తిధర లు పింజరకం బిబి మోడ్ 8110గా పింజరకం బిబి స్పెషల్ 8060గా, పింజరకం ఎంఎసిహెచ్ 8010గా ఉన్నాయ న్నారు. ఇందుకు సంబందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలను మానిటరింగ్ చేసేందుకు లోకల్ కమిటీలను నియమించి, ఎప్పటికప్పుడు రైతులు మద్దతుధర పొందేలా కృషి చేయాలన్నారు. లీగల్ మెట్రాలాజీ అధికారులు తేమకొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు. సిసిఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపకశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందులో మండల వ్యవసాయాధికారి రాంప్రసాద్, ఎఈఓలు, రైతులున్నారు.

ఎలక్షన్ ఈవిఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
జిల్లా కలెక్టర్ పక్కన గల ఎలక్షన్ ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ హైమావతి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం వద్ద రక్షణ చర్యలను పరిశీలించి లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టూ సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. గోదాం చుట్టూ పోలీసులు 24 గంటలు గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చేయాలని సూచించారు.



ఈవిఎం గోదాంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

372 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం సీజ్

పట్టుబడిన అక్రమ పిడిఎస్ బియ్యం

దుబ్బాక, అక్టోబరు 18, ప్రభాతవార్త:
అక్రమంగా నిల్వచేసిన 372 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు శుక్రవారం సీజ్‌చేసిన సంఘటన అక్బర్ పేటభూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మొతె గ్రామ శివారులో లక్ష్మిప్రసన్న రైస్‌మిల్‌లో జరిగింది. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలమేరకు అన్ని రైస్‌మిల్స్‌ను తనిఖీ చేస్తున్న క్రమంలో మొతె గ్రామ శివరులో ఉన్న లక్ష్మిప్రసన్న రైస్ మిల్‌ని తనిఖీ చేయగా అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్
బియ్యాన్ని గుర్తించారు. మెత్తం 372 క్వింటల్ పిడిఎస్ బియ్యాన్ని నిల్వచేశారు అని విజిలెన్స్ అధికారులు తెలిపారు. అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని నిల్వ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.

నా కొడుకు మృతికి కారకులను శిక్షించండి!

జోగిపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:
నా కొడుకు మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయంచేయాలంటూ గత నెల చౌటకూరు మండలం శివంపేట బ్రిడ్జిపైనుంచి మంజీర నదిలోకి దూకి మృతిచెందిన యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ అల్లె లోక్‌చంద్ర తల్లి అల్లె ప్రమీల తన ఆవేదన వ్యక్తంచేసింది. గత నెల 28న అల్లె లోక్‌చంద్ర బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకోగా, భారీ నీటి ప్రవాహం ఉండటంతో మృతదేహం లభించలేదు. కాగా చౌటకూరు మండలం వెండికోల్ శివారులో శుక్రవారం మృతదేహం పొదల్లో కనిపించటంతో పోలీసులు అక్కడే పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబసభ్యులకు అప్పగించారు. ఆ మృతదేహాన్ని జోగిపేటకు అంబులెన్స్‌లో తీసుకువచ్చి శనివారం ఉదయం తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా చేశారు. నా కొడుకు మృతికి జోగిపేటకుచెందిన నలుగురు వ్యక్తులే కారణమంటూ ఆమె ఆరోపించారు. గత కొంత కాలంగా ఆనలుగురు వ్యక్తులు నాకొడుకును వేధిస్తున్నారని,

మృతదేహంతో ధర్నాచేస్తున్న దృశ్యం

ఆకారణంగానే నాకొడుకు మృతిచెందాడని, ఈవిషయంలో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తమకు న్యాయం జరగటం లేదని ఆమె రోదించారు. కాగా కొద్దిసేపటికి పోలీసులు అక్కడకు వచ్చి ఆమెను సముదాయించి పంపివేయటంతో, మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు.

కుటుంబకలహాలతో వృద్ధుడు ఆత్మహత్య

-క్రిమిసంహారక మందు సేవించిన వృద్ధుడు

పాపన్నపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:
కుటుంబకలహాలతో క్రిమిసంహారక మందు సేవించి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడినసంఘటన మండలపరిధిలోని ఆరేపల్లిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబీకులు, పోలీసుల సమాచారంమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కుర్మ లక్ష్మయ్య(55) వ్యవసాయంచేస్తూ కుటుంబీకులతో జీవనం సాగిస్తున్నాడు. అయితే లక్ష్మయ్యకు ఇరువురు భార్యలు. కాగా, ఇరువురికి సంతానం కలుగగా, కుమారులకు వివాహాలు కాగా, కుమార్తె బిటెక్ ఉన్నత చదువులు చేస్తుంది. మద్యానికి బానిస అయిన మృతుడు తరచూ మద్యం సేవించడంతో కుటుంబంలో గొడవలతో కలతచెందిన లక్ష్మయ్య గత గురువారం క్రిమిసంహారమందు సేవించడంతో విషయం గమనించిన కుటుంబీకులు వెంటనే మెదక్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గత రెండురోజులుగా చికిత్సపొందుతూ శనివారం మృతిచెందడంతో పాపన్నపేట పోలీసులకు కుటుంబీకులు ఫిర్యాదుచేయడంతో పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బంగారం చోరీచేసిన నిందితుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సిఐ శ్రీను

చేర్యాల, అక్టోబరు 18, ప్రభాతవార్త:
ఓ ఇంట్లో బంగారం చోరీచేసిన నిందితులను చేర్యాల పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం చేర్యాల సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ శ్రీను నిందితుల వివరాలను వెల్లడించారు. చేర్యాల మండలం, ముస్త్యాల గ్రామానికి చెందిన తరిగొప్పుల నర్సింలు ఈనెల 4వ తేదీన ఇంటికి తాళంవేసి హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటితాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ నవీన్ క్లూస్ టీం ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం రోజున ఎస్సై నవీన్, టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిబ్బందితో కలిసి ఎల్లమ్మ టెంపుల్ ఆవరణలో వాహనాలు తనిఖీచేస్తుండగా అదేగ్రామానికిచెందిన కెంచు శివశంకర్, సల్లూరి సిద్ధిరాములు వీరు ఇద్దరు బైకుపై వచ్చి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, పట్టుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వారివద్ద నుండి మూడున్నర తులాల బంగారు నెక్లేస్, 25తులాల వెండిపట్టీలు, కెటిఎమ్ బైక్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీన పరచుకొని పై ఇద్దరి నిందితులను అరెస్టుచేసి జ్యుడీషియల్‌కు తరలించారు. దొంగసొత్తుకొన్న నిందితుడినికూడా త్వరలో పట్టుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నవీన్, టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టపాసుల దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

తగలబడ్డ సేల్స్ కౌంటర్

జోగిపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:
హోల్‌సేల్ టపాసుల దుకాణంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అందోలు శివారులోని కటుకం వేణుగోపాల్ హోల్‌సేల్ టపాసుల దుకాణంలో శనివారం సాయంత్రం ఈసంఘటన చోటుచేసుకుంది. ఇక్కడ సేల్స్ కౌంటర్ ఉన్నగదిలో ప్రమాదవశాత్తూ టపాసులు అంటుకున్నాయి. దీంతో అక్కడున్న వారు దూరంగా వెళ్లిపోయారు. భారీ అగ్నిప్రమాదం సంభవించి టపాసులు పూర్తిగా కాలిపోయినప్పటికీ, అక్కడున్నవారికి ఎవరికీ ఎలాంటిప్రమాదం జరగలేదు. ఈఘటనలో టపాసులుపేలి భారీశబ్దాలతో మంటలు ఎగిసిపడ్డాయి. సేల్స్ కౌంటర్‌లో మాత్రమే ప్రమాదంజరిగింది. పక్కనే ఉన్న మెయిన్‌గోదాంలో మాత్రం ఎలాంటిప్రమాదం జరగలేదు. ప్రమాదంజరిగిన కొద్దిసేపటికే జోగిపేటకు చెందిన ఫైర్‌ఇంజన్ అక్కడకు చేరుకోగా మంటలు ఆర్పడానికి మిగతా ప్రాంతాలనుంచి కూడా ఫైర్ ఇంజన్లు రప్పించారు. ప్రమాదంజరిగిన హోల్‌సేల్ టపాసుల దుకాణంవద్దకు భారీగా జనంచేరటంతో, అప్పటికీ మంటలు పూర్తిగా ఆగకపోవటంతో పోలీసులు జనాన్ని కొద్దిదూరంనుంచేనిలువరించారు. అయితే ప్రమాదానికి అసలుకారణం ఏమిటనేది స్పష్టంగా తెలియరావటంలేదు. ఎంత మేరకు నష్టం జరిందనేది కూడా తేలాల్సి ఉంది.

బస్తీ బాటలో విద్యుత్ అధికారులు..

బస్తీ బాటలో పాల్గొన్న అధికారులు

జీడిమెట్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో సమస్యల తలెత్తకుండా ముందస్తు చర్యలో భాగంగా విద్యుత్ అధికారులు బస్తీబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం జీడిమెట్ల ఏడిఈ ప్రేమ్ కుమార్, ఏఈ ప్రసన్న ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి డిసిపి ఆఫీస్, హెచ్ఎంటి సొసైటీ వివిధ ప్రాంతాలలో ప్రధాన విద్యుత్ సరఫరా లైలను పరిశీలించారు. ఈ సందర్భంగా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేశారు. అనంతరం ఏడీఈ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఈదురు గాలులకు, వర్షానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ బస్తీ బాటలో భాగంగా చెకింగ్ నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే తమ లక్ష్యమని అన్నారు.

శబరిమలకు తరలివెళ్లిన అయ్యప్ప స్వాములు

మణికొండ శివాలయం నుంచి శబరిమల కొండకు పాదయాత్రగా బయలు దేరి వెళ్తున్న అయ్యప్ప స్వాములు.

నార్సింగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త : గురుస్వామి రాజుగౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు మణికొండ నుంచి శబరిమలకు తరళి వెళ్లారు. దేవాలయంలో గురుస్వాముల సమక్షంలో ఇరుముడులు కట్టుకొని పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా స్వాములు చేసిన అయ్యప్ప నామ శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, నాయకులు బుద్ధోళు శ్రీరాములు, మధుసూదన్‌రెడ్డి, అరవింద్, ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, శివానందరెడ్డి, రామిరెడ్డి, ఇందిరా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌డి స్టూడెంట్‌ను అభినందించిన మంద క్రిష్ణ మాదిగ

పిహెచ్‌డి స్టూడెంట్‌ను అభినందిస్తున్న మంద క్రిష్ణ మాదిగ

అడ్డగుట్ట, అక్టోబర్ 18 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డి ప్రవేశ పరీక్షలో 10వ ర్యాంక్ సాధించిన గుడ్డిపోచగల్ల నిషాంత్ కుమార్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్తాపక అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద క్రిష్ణ మాదిగ అభినందించారు. ఓయులోని ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ విభాగంలో ఎస్సీ వర్గీకరణతోనే తనకు సీట్ వచ్చిందని నిషాంత్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంద క్రిష్ణ మాదిగ ఆ స్టూడెంట్‌కు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

రెజ్లింగ్ పోటీల్లో తనిష్క్ యాదవ్‌కు పసిడి పతకం

జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్-19రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకం సాధించిన తనిష్క్ యాదవ్

నార్సింగి, అక్టోబర్ 18 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్-19 రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో జైభవాని వ్యాయామశాలకు చెందిన తనిష్క్ యాదవ్ పహిల్వాన్ పసిడి పతకం సాధించాడు. శనివారం నార్సింగిలో దానయ్య వ్యాయామశాలలో ప్రభుత్వ అధికారుల సమక్షంలో జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్-19.రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు. శంషాబాద్‌లోని సక్సెస్ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న తనిష్క్ యాదవ్ ఈ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, విజేతగా నిలిచాడు. నిర్వాహకులు, అధికారులు అందరూ తనిష్క్‌ను అభినందించారు. ఈ నెల 21.వ,తేదీన తెలంగాణ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక చేశామని అధికారులు స్పష్టం చేశారు. తనిష్క్ రాష్ట్రస్థాయి పోటీలలో సైతం విజయం సాధించాలని తోటి పహిల్వాన్లు, కోచ్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారి ఈశ్వర్, మల్ల యోధులు అంజన్న, బాబన్న, రాజ్ కుమార్, కొండల్, వీరేష్, రుద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవోపై హై కోర్టు స్టే ఇవ్వడం అన్యాయం

జెబిఎస్ వద్ద నిర్వహించిన బంద్‌లో ప్రసంగిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. బిసీ బంద్ పిలుపు మేరకు శనివారం సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్ వద్ద తెలపెట్టిన బంద్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 52 శాతం ఉన్న బిసీలను 42కు కుదించడం సరైంది కాదన్నారు. 50 యేండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక ముఖ్య మంత్రి కూడా కాలేక పోయారన్నారు. మంత్రి వర్గంలో బిసీలకు సముచిత స్థానం లేదన్నారు. బిసీలు ఆర్థిక, రాజకీయంగా, సామాజిక, విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసీల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. దేశంలో బిసీలకు నిజాయితీగా రిజర్వేషన్లు కల్పించింది తమిళనాడు రాష్ట్రమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బిసీ ఉద్యమ నేత నారగోని,బిజెపి సీనియర్ నాయకులు పిట్ల నాగేశ్ ముదిరాజ్, బి.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీ బస్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నేతలు గజ్జెల నాగేశ్, టీ.ఎన్,నర్సింహ్మ ముదిరాజ్ తదితరులు

బోయిన్‌పల్లి మార్కెట్ వద్ద ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు ఇటుక శ్రీకిషన్ మాదిగ తదితరులు

మూసాపేట్‌లోని మున్సిపల్ కార్యాలయం నుంచి కూకట్‌పల్లి వై జంక్షన్ వరకు జరిగిన బంద్‌లో పాల్గొన్న బండి రమేష్

దుండిగల్ మున్సిపాలిటీలో పరిధిలో 42శాతం బీసీ రిజర్వేషన్ కొరకు మున్సిపల్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌లో పాల్గొన్న నాయకులు

ప్రగతినగర్ జరిగిన బంద్‌లో పాల్గొన్న నాయకులు

నార్సింగిలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆందోళన చేస్తున్న సిపిఐ నాయకులు మల్లేష్, శంకరయ్య , శ్రీనివాసులు, ప్రకాశ్, బిక్షపతి, రాజు నాయక్, కేశవులు, కృష్ణ, రాజు

బీసీ బంద్‌లో పాల్గొన్న టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ ,పి.సాయిబాబా, నేతలు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్ తదితరులు

గుడిమల్కాపూర్‌లో తెలంగాణ బంద్‌లో పాల్గొన్న బిజెపి, ఎంఐఎం నేతలు

కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌లో పాల్గొన్న బైరి ప్రశాంత్ గౌడ్

మెహిదీపట్నం ఆర్టీసీ డిపో ముందు తెలంగాణ బంద్ లో పాల్గొన్న నాంపల్లి బిఆర్ఎస్ నేతలు

తెలంగాణ బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలను టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు.

బీసీ బంద్‌లో బాగంగా షాపులను మూసివేయిస్తున్న జంటనగరాల మహేంద్ర మేదరి సంఘం గ్రేటర్ అధ్యక్షుడు రేషం మల్లేష్

కాంగ్రెస్ నాయకులు విశాల్ సుధాం,త్రికాల మనోజ్ కుమార్‌లు అన్నారు.బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్యారడైజ్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు.

బీసీల బంద్‌కు మద్దతుగా డి వివేకానంద్‌నగర్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

బీసీ బంద్‌లో ప్రసంగిస్తున్న తెలంగాణ కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సుదమల్ల వెంకటస్వామి

కాంగ్రెస్‌పార్టీ,బీసీ సంఘాల ఆద్వర్యంలో బంద్ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే ధ్యేయం

రాయదుర్గం ల్యాంకోహిల్స్‌లో హైడ్రామా...

-పోలీసు స్టిక్కర్ కారులో వచ్చి సెక్యూరిటీ సిబ్బందిపై దాడి
-సెక్యూరిటీ సిబ్బంది ఆందోళన
- పలువురి అరెస్టు
-మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారిపై ఆరోపణలు

గచ్చిబౌలి, అక్టోబరు 18 ప్రభాతవార్త

రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ల్యాంకోహిల్స్‌లో హైడ్రామా చోటుచేసుకుంది. పోలీసు స్టిక్కర్ ఉన్న కారులో వచ్చిన ఓ విజిటర్‌ను పాస్ లేకుండా లోపలికి అనుమతించేందుకు నిరాకరించిన వ్యవహారం చిలికిచిలికి గాలివానగా మారింది. విజిటర్, సెక్యూరిటీ సిబ్బంది మధ్య వివాదం చోటుచేసుకొని తోపులాట జరుగడంతో ల్యాంకోహిల్స్‌లో ఉంటున్న వ్యక్తి తన అనుచరులతో వచ్చి సెక్యూరిటీ సిబ్బంది మీద దాడికి పాల్పడ్డాడు. ఓ వైపు రాయదుర్గం పోలీసులు ఈ విషయమై కేసు నమోదు చేసి 10మందికి నోటీసులు జారీ చేయడంతో పాటు మరో 5గురు పరారీలో ఉన్నట్లు నిర్ధారించారు. కాగా నిందితులను అరెస్టు చేయాలని ఆందోళన చేపట్టిన సెక్యూరిటీ సిబ్బంది మీద పరారీలో ఉన్న 5గురు మరోసారి దాడికి పాల్పడడంతో ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ వివాదంలో ఓ ఐపిఎస్ పేరు వినిపించం సంచలనంగా మారింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ల్యాంకోహిల్స్‌లోని బ్లాక్3 ఎల్‌హెచ్‌లో మహారాష్ట్ర క్యాడర్ ఐపిఎస్ అధికారి తల్లి అద్దెకు ఉంటుంది. వీరి ఫ్లాట్ పక్కనే ఉన్న ఫ్లాట్ నెంబరు 1703లో ఉండే మురళీ వద్దకు వెళ్లేందుకు వినాయకరెడ్డి అనే వ్యక్తి ఈనెల 15వ తేదీన వచ్చాడు. విజిటర్స్ లైన్‌లో కాకుండా రెసిడెంట్స్ లైన్‌లో రావడంతో పాస్ ఇచ్చేందుకు సెక్యూరిటీ సిబ్బంది నిరాకరించడంతో మురళీ కిందకు వచ్చాడు. సెక్యూరిటీ సిబ్బంది బాలక్రిష్ణతో మురళీ గొడవ పడగా, మురళిని బాలక్రిష్ణ నెట్టివేశాడు. దీంతో కోపోద్రిక్తుడైన మురళీ బాలక్రిష్ణ మీద చెయి చేసుకోగా ఒకరి పై ఒకరు దాడి చేసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయిన మురళీ సాయంత్రం 7.30 గంటల ప్రాంతంలో తన అనుచరులు 15మందితో వచ్చి సెక్యూరిటీ సిబ్బంది బాలక్రిష్ణ, చందులపై దాడికి పాల్పడ్డాడు. దీంతో సెక్యూరిటీ సిబ్బంది రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దాడి చేసిన 10మందిని గుర్తించి నోటీసులు ఇచ్చి పంపగా, మరో 5గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మరోవైపు ఈ విషయమై సెక్యూరిటీ సిబ్బంది ల్యాంకోహిల్స్ గేటు ముందు ఆందోళన చేపట్టారు. పోలీసు మొబైల్ పార్టీ చేరుకొని నిందితుల మీద కేసు నమోదు చేసినట్లు తెలిపి ఆందోళన విరమింపజేశారు. అదే సమయంలో పరారీలో ఉన్న 5గురు నిందితులు ఓ పోలీసు స్టిక్కర్ ఉన్న వాహనంలో అక్కడికి చేరుకొని పోలీసులు చూస్తుండగానే సెక్యూరిటీ సిబ్బంది మీద మరోసారి దాడికి పాల్పడ్డారు. ఈ విషయాలు అక్కడి సిసి కెమెరాల్లో సైతం రికార్డు అయ్యాయి. దీంతో రాయదుర్గం పోలీసులు సదరు 5గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా మహారాష్ట్ర క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అండదండలతోనే నిందితులు చెలరేగి పోయారని, కేసును నీరుగార్చేందుకు పోలీసులపై ఒత్తిడి సైతం తీసుకువచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అరెస్టులు లేకుండా నోటీసులతో సరిపెట్టాలని పోలీసు ఉన్నతాధికారులను కోరినా సైబరాబాద్ పోలీసులు అందుకు నిరాకరించి నిందితులను అరెస్టు చేసినట్లు తెలుస్తుంది.

రంగస్థల ప్రావీణ్యుడు దుగ్గిరాల సోమేశ్వరరావు : డా. డిఎస్ఎన్.మూర్తి

నాంపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త :

సుప్రసిద్ధ రంగస్థల నటుడు, దర్శకుడు, సున్నిత మనస్కుడు, ఎన్టీఆర్ అవార్డు గ్రహీత, ఇంజనీరు దుగ్గిరాల సోమేశ్వరరావు గొప్ప రంగస్థల దిగ్గజం, బహుముఖ రంగస్థల ప్రావీణ్యుడని కేంద్రీయ విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యుడు డా. డి.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. సోమేశ్వరరావులో మంచి కవి, రచయిత, స్వరధాటి కూడా ఉందని కొనియాడారు. రసరంజని హైదరాబాద్, దుగ్గిరాల కుటుంబ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో సోమేశ్వరరావు 93వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్ఎన్.మూర్తి, ఆత్మీయ అతిథులు అమరేంద్ర, డా. డి.విజయభాస్కర్, రసరంజని రామకోటేశ్వరరావు, నటరాజ్, మోహనసేనాపతి తదితరులతో కలిసి సోమేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా

పలువురు ప్రముఖులకు గౌరవ ఆత్మీయసత్కారం చేస్తున్న రమణాచారి, మూర్తి, ఎ.నరసింహారావు తదితర అతిథులు

మూర్తి రంగస్థల నాటక రచయిత, నటుడు జె.శశిమోహన్, రంగస్థల టీవి సినీనటి ఎ.నాగమణి, రాయప్రోలు భగవాన్‌లను ఘనంగా సత్కరించి ఆత్మీయ పురస్కారాల ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. చివరిగా మల్లీశ్వరి ఆర్ట్స్ హైదరాబాద్ వారిచే పి.భవాని ప్రసాద్ రచన, పోలిమెట్ల సుబ్బారావు దరకత్వంలో సందేశాత్మకంగా రూపొందిన నాటిక నువ్వోసగం-నేనోసగం అద్భుతంగా ప్రదర్శింపబడి వీక్షకుల ప్రశంసలందుకుంది.

సుప్రసిద్ధ గాయనీమణుల సమ్మిళితగాత్రం శారదాసాయి : ఛైర్మన్ రవికుమార్

రవీంద్రభారతి, అక్టోబరు 18 ప్రభాతవార్త : సుప్రసిద్ధ గాయనీమణులు సుశీల, జానకి, చిత్రల సమ్మిళితగాత్రం ప్రఖ్యాత నేపథ్య గాయని శారదాసాయి అని ఆంధ్రప్రదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ ఛైర్మన్ మందలపు రవికుమార్ అభివర్ణించారు. ప్రార్థనాగీతానికి ప్రతీక గాయని శారదసాయి అన్నారు. గత 12 సంవత్సరాలుగా ఆనందభైరవి సాంస్కృతిక, సాంఘిక సేవాసంస్థ ద్వారా సంగీతయాత్రను దిగ్విజయంగా సాగిస్తూ జాతీయ అంతర్జాతీయ వేదికలపై తన గానామృతాన్ని అందించడం ద్వారా తెలుగువారి వైభవ ప్రభావాలను విశ్వవ్యాప్తం చేశారని కొనియాడారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని శారదాసాయి సమర్పణ శ్రీనివాససాయి సమన్వయంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో అంబరాన్నంటిన తెలుగు, హిందీ సినీసంగీత విభావరి, పురస్కారాల ప్రదానోత్సవ సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం.రవికుమార్ సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, ఉత్తమ సినీనేపథ్య గాయని మాళవిక, సందీప్, విశిష్ట అతిథులు కాకతీయ డైనాస్టి ఛైర్మన్ పి.శ్రీనివాసరావు, యోగ గురు అరుణ, శ్రీనివాస్, గౌరవ అతిథులు ఎన్.సుందర రాజు ఉద్యానవనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దోనేపూడి చక్రవాణి

ప్రఖ్యాత గాయని మాళవికను ఘనంగా సత్కరిస్తున్న రవికుమార్, శ్రీనివాసరావు, చక్రపాణి, శారదాసాయి, దైవజ్ఞశర్మ తదితర అతిథులు

తదితరులతో కలిసి వివిధరంగాలకు చెందిన ప్రముఖులు లోక వెంకట్రాంరెడ్డి, కె.వి.బ్రహ్మానందం, డా. జిబికె.రావు, డా. ఎం. వెంకటేశ్వరరావు, సరోజ, సిద్ధిరాములులను ఆనందభైరవి పురస్కారాలతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. సభకుముందు శారదాసాయి నేతృత్వంలో ప్రముఖ వర్ధమాన గాయకులచే వీనులవిందుగా సాగిన తెలుగు, హిందీ సినీసంగీత విభావరి ఆహూతులను అలరించి తన్మయుల్ని చేసింది.

విద్యా, ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్లు కల్పించాలి : చంద్రశేఖర్ గౌడ్

హైదరాబాద్,అక్టోబరు 18,ప్రభాతవార్త:

బీసీ జేఏసీ తలపెట్టిన తెలంగాణ బందుకు మద్దతుగా తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి జిల్లా కార్యాలయం లో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జ్ ధరించి విధులకు హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం భోజన విరామ సమయం లో ఉద్యోగులు వారి కార్యాలయం లో నిరసన తెలిపి నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు ముకురాల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జలసౌధ కార్యాలయంలో కోటి ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయం లో నిరసన వ్యక్తం చేస్తూ బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించాలని విద్యా ఉద్యోగాలో కూడా రిజర్వేషన్ కల్పించాలని ప్రమోషన్ లో కూడా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉద్యోగులు నల్లబ్యాచులు ధరించి ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు. ఈకార్యక్రమానికి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి రమా దేవి, అడ్వైజర్ సుంకర శ్రీనివాస్, తహశీల్దార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాక రమేష్ , జలమండలి బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామ రాజు ,అ వైద్య ఆరోగ్యశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి నారాయణ, కోశాధికారి జగన్మోహన్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, కె అనిల్ కుమార్ మొగురాల శ్రీనివాస్ యాదయ్య, ప్రభాకర్, రవికుమార్, మహేంద్రా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు

భాగ్యలక్ష్మీ మందిరంలో దీపావళి మహోత్సవాలు

చార్మినార్,అక్టోబర్ 18 ప్రభాతవార్త :

చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో దీపావళి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మందిరం ట్రస్టీ శశికళ తెలిపారు.అక్టోబర్ నెల 20వ మందిరంలో దీపావళి పూజా కార్యక్రమం జరుగుతుందని ఆమె తెలియజేశారు.సాయంత్రం శ్రీ భాగ్య లక్ష్మీ అమ్మవారి ఖజానా భక్తులకు పంపిణీ చేయనున్నామని శశికళ వెల్లడించారు. దీపావళి సందర్భంగా పటిష్టమైన భద్రతా ఎర్పాట్లుచేశామని చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎ రమేష్ తెలిపారు.దీపావళి సందర్భంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని అందంగా అలంకరించారు

31 మంది.. 48 నామినేషన్లు

- మూడో సెట్ నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీతగోపీనాథ్
- జూబ్లీ ఉపఎన్నికల్లో సెంచరీ దాటిన నామినేషన్లు

జూబ్లీహిల్స్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో నిలిచేందుకు శనివారం అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం నాటికి మొత్తం 63 మంది 79 నామినేషన్లు దాఖలు చేయగా శనివారం 31 మంది అభ్యర్థులు 48 నామినేషన్లను దాఖలు చేశారు. దీంతో మొత్తం నామినేషన్ల సంఖ్య 127 నామినేషన్లు దాఖలు అయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్ శనివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, వివేకానాందలతో కలిసి వచ్చి తన మూడో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లు వేసిన వారిలో నిరుద్యోగులు, ఆర్ఆర్ఆర్ బాధితులు, సామాజిక తెలంగాణ ఉద్యమకారులు ఉన్నారు. లోక్ తాంత్రిక్ జనతాదల్ పార్టీ నుండి అభినయ్ దర్శన్, తెలుగు రాజ్య అధికార సమతి నుండి మీసాల కృష్ణ, మజ్లిస్ ఇత్తెహాద్ మిలత్ పార్టీ నుండి తాహెర్ కమల్‌తోపాటు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో ఒకరు మినహా 14 మంది రెండో సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. బీజేపీ నుండి లంకల దీపక్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఆయనకు సంబంధించిన తొలి నామినేషన్‌ను దాఖలు చేయగా, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణువర్ధన్ రెడ్డి ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు.

నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తున్న మాగంటి సునీత. చిత్రంలో సుధీర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి

సల్మాన్ ఖుర్షీద్‌కు సద్భావన అవార్డు ప్రధానం

చార్మినార్,అక్టోబర్ 18 ప్రభాతవార్త :

రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన చార్మినార్ వద్ద జరగనున్న కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి. సిడబ్ల్యుసి సభ్యులు సల్మాన్ ఖుర్షీద్ కు సద్భావన అవార్డును ప్రధానం చేయనున్నామని సమితి ప్రధాన కార్యదర్శులు జి.ఆనంద్, సయ్యద్ షా ముజాహిద్ హుస్సే నీలు తెలిపారు.ఆదివారం ఉదయం 10.30 గంటలకు జరగనున్న కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఎఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీ పీసీసీ అధ్యక్షులు, ఎంఎల్ సి మహేష్ కుమార్ గౌడ్, తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని వారు తెలియజేశారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభకు అధ్యక్షత వహించనున్నారని వారు తెలిపారు.

మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్‌ల దుర్వినియోగంపై చర్యలు

సికింద్రాబాద్, అక్టోబర్ 18 ప్రభాతవార్త: హైదరాబాద్ డీజీ డ్రగ్ కంట్రోలర్ షానవాజ్ కాసిం ఐపీఎస్ ఆదేశాల అనుసారం సికింద్రాబాద్ డగ్ ఇన్స్పెక్టర్ గోవింద్ సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ సీతాఫల్‌మండి నామాలగుండులో అక్రమంగా నిల్వచేసి విక్రయించిన మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్‌ల నిల్వలను డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఎం.నరేశ్ అనే మెడికల్ వ్యాపారి నుంచి గుండె ఉద్దీపన మందులు టెర్మిన్ ఇంజెక్షన్లు, టెర్మివా ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నారు.జిమ్‌లలో బాడీ బిల్డింగ్ దుర్వినియోగం కోసం ఈమందులను జిమ్‌కు వెళ్లేవారికి చట్టవిరుద్ధంగా విక్రయిస్తున్నారు.త్వరగా బాడీ బిల్డప్ చేసుకోవాలని అత్యాశతో ఈ మధ్యకాలంలో వీటి ఉపయోగం వల్ల మరణాల సంఖ్య పెరిగిందని అధికారులు తెలిపారు.

జగదేవ్‌పూర్‌లో ప్రశాంతంగా బిసి బంద్

జగదేవ్‌పూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుపై బిసి జేఏసి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో పలు పార్టీల, పలు సంఘాల ఆధ్వర్యంలో బంద్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జై బిసి, మేమెంతో మాకంత అనే నినాదాలతో స్థానిక ఎల్లమ్మ దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అన్ని పార్టీల నాయకులు, బిసి సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, జగదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్ ముదిరాజ్, బిసి జేఏసి కన్వీనర్ రాగుల బలరాం, గజ్వేల్ ముదిరాజ్ జేఏసి ఉపాధ్యక్షుడు బరిగె నర్సింలు ముదిరాజ్, నర్ర రామచంద్రం, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దాసరి ఐలయ్యయాదవ్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, మాజీ ఎంపిటిసిల మండల ఫోరం అధ్యక్షుడు కావ్య దర్గయ్య, జిల్లా ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, వివిధ బిసి సంఘాల నాయకులు కుమ్మరి కనకయ్య, రొయ్యల కరుణాకర్ ముదిరాజ్, కొంపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, భూమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి, కాంగ్రెస్ డ్రామాలో నలిగిపోతున్న బిసిలు

-బిసి బంద్‌కు సంపూర్ణ మద్దతు విశ్వనాథ్, మిత్రపక్షాలు



ధర్నా చేస్తున్న వారిని అడ్డుకుంటున్న పోలీసులు

నారాయణఖేడ్, అక్టోబరు 18 ప్రభాతవార్త:
బిసి బంద్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో మాల మానాడు కార్యకర్తలు నాయకులు, మిత్రపక్షాలు సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్ విజయవంతమైందని ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షుడు విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా మాలమహానాడు అధ్యక్షులు విశ్వనాథ్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు పెంపు కొరకు బీజేపీ, కాంగ్రెస్ కలసి బీసీలను మోసం చేస్తున్నాయని తెలిపారు. బీజేపీ డ్రామా, కాంగ్రెస్ ఆడే డ్రామాలో బీసీలు మోసపోతుండడం బాధాకరం అన్నారు. బీసీ లీడర్లు అందరూ చెరో పార్టీ కండువా వేసుకొని పార్టీ కోసం ధర్నాచేస్తే రిజర్వేషన్ రావని, ప్రజా ఉద్యమంగా మలిచి పోరాడాలన్నారు. ఎవరికి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్నారని, కాంగ్రెస్ బిజెపి లీడర్లకే అర్థం కావడం లేదని ఇప్పటికైనా నాయకులు ప్రజలను మోసం చేయడం ఆపివేసి న్యాయపరంగా పోరాడాలని మాల మహానాడు నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు విశ్వనాథ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్,నర్సింలు, సిపిఐ నాయకులు, ఆనంద్,బిఎస్‌పి నాయకులు పండరి, ప్రజాసంఘాల నాయకులు నర్సింలు, కన్సీరామ్, అశోక్, సతీష్ తదితరులు ఉన్నారు.

కౌడిపల్లిలో బిసి బంద్ విజయవంతం

జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా చేస్తున్న దృశ్యం

కౌడిపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త:
బిసి 42% రిజర్వేషన్ కల్పించాలంటూ నిరసిస్తూ బిసి సంఘాల తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపు మేరకు కౌడిపల్లి మండల వ్యాప్తంగా శని వారం నాడు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సంపూర్ణ విజయవంతమైంది. ఉదయం నుండి అఖిలపక్ష పార్టీల మండల అధ్యక్షులు మండల వ్యాప్తంగా వ్యాపార దుకాణాలను బంద్ చేయించి, వెంకట్‌రావు పేట గేట్, మండల కేంద్రమైన కౌడిపల్లిలో బీసిలకు సముచిత న్యాయం కల్పించి, 42% బీసి రిజర్వేషన్ కల్పించాలంటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై ధర్నాచేశారు. కార్యక్రమంలో బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు ఖాజీపేట రాజేందర్, నియోజకవర్గ కాంగ్రేస్ సినియర్ నాయకులు చంద్రం కృష్ణగౌడు, కాంగ్రెస్, బిజేపి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పట్లోరి శ్రీనివాస్ రావు, రాఖేశ్, సాన రామాగౌడు, మండల అఖిలపక్ష సినియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి, మాటూరి శాఖయ్య, మక్బుల్, ఎం వీరాగౌడు, వెంకట్‌రావుపేట సలీం, పోల నవీన్, మంగళపర్తి సందీప్, నాగుసాన్‌పల్లి యేల్లం, బెస్త అనిల్, సంతోష్‌గౌడు, కోండల్ రెడ్డి, బండ సాయాగౌడు, శంకర్, సంధ్యగల క్రిష్ణ, భిక్షం, గౌడిచర్ల పాండు, బాల్ లింగం, సంగప్పలతోపాటు ఆయా గ్రామాల నుండి వచ్చిన ఆఖిలపక్ష పార్టీల కార్యకర్తలు, యువజన సంఘాల సభ్యులు, గౌడన్నలు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో బిసి బంద్ విజయవంతం

తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న బిసి సంఘం నాయకులు

అల్లాదుర్గం, అక్టోబరు 18, ప్రభాతవార్త:
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల పిలుపు మేరకు శనివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో నిర్వహించిన బంద్ సంపూర్ణంగా ప్రశాంతంగా ముగిసింది. బిసి జేఏసి నాయకులు, ఆయా పార్టీల నాయకులు బిజ్జ సత్యనారాయణ, కంచరి బ్రహ్మం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు, సదానందం, కాల రాములు ఆధ్వర్యంలో అల్లాదుర్గంలోని వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు బంద్‌చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, కుల సంఘాల నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు దశరథ, మధుసూదన్, బత్తుల సురేష్, మాజీ నర్సంచన బేతయ్య, మద్దురి సురేష్, జైపాల్, డాక్టర్ సత్యం, మూసా కరీముల్లా, మదర్ సీలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బిసి బంద్

ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

చౌటకూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:
మండల పరిధిలోని శివంపేట రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు బిసి బంద్‌లో పాల్గొన్నారు. బంద్ ప్రశాంతంగా సంపూర్ణంగా కొనసాగింది. మండలకేంద్రమైన చౌటకూరుతోపాటు మండల పరిధిలోని సుల్తాన్‌పూర్, కోర్పోలు, శివంపేట తదితర గ్రామాల్లో వ్యాపార సముదాయాలను, విద్యా సంస్థలను మూసివేసి బంద్ సంపూర్ణంగా అయ్యేలాచేశారు. శివంపేట 161వ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివ కుమార్, నాయకులు తుంగె అనంతయ్య, మిర్యాల రాములు, శ్రీశైలం, ఆర్ మల్లేశం, ప్రభులింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో బిసి బంద్ సంపూర్ణం

-బంద్‌కు మద్దతు తెలిపిన అన్ని పార్టీల, సంఘాల నాయకులు

బైక్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
బడుగు, బలహీన వర్గాల బలోపేతం కోసం 42 శాతం రిజర్వేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదం తెలిపినప్పటికీ బిసి బిల్లును కేంద్రంతో పాటు కొన్ని వర్గాలకు చెందిన వారు న్యాయ స్థానాలకు వెళ్ళి బిసి బిల్లు అమలుకు అడుపడడం సిగ్గుచేటని బిసి సంఘాల నేతలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర బంద్‌లో భాగంగా శనివారం గజ్వేల్ పట్టణంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులతో పాటు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు బంద్‌కు పిలుపునిచ్చారు. బంద్‌లో భాగంగా ఉదయం 5 గంటలకే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో వద్ద బిసి సంఘాల నాయకులు బస్సులు డిపో నుండి బయటకు వెళ్ళకుండా డిపో ముందు నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉదయం 5గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు గజ్వేల్ పట్టణంలో అన్ని దుకాణ సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు వెంటనే చొరవ చూపాలన్నారు. రాష్ట్ర బంద్ సందర్భంగా అన్ని పార్టీల నాయకులు బంద్‌కు మద్దతు తెలుపుతూ బైక్‌లపై ర్యాలీ నిర్వహించి నిరసన తెలుపడం కొసమెరుపు. కార్యక్రమంలో బిసి సంఘాల జేఏసి నాయకులు కళ్యాణ్‌కార్ నర్సింగరావు, కొట్టాల యాదగిరి, పొన్నాల కుమార్, తుమ్మ శ్రీనివాస్, లింగం, గడియారం వెంకటేశంచారి, అరునోజి లక్ష్మీనరసింహచారి, ముత్యాల విఠల్‌చారి, కొక్కొండ శ్రీనివాస్‌చారి, గడియారం స్వామిచారి, న్యాయవాది కేతోజి వినోద్‌చారి, రిటైర్డు ఉపాధ్యాయుడు ఎల్లయ్య, సందబోయిన ఎల్లయ్య, ఉపాధ్యాయులు సత్తయ్య, వెంకటయ్య, కానుగుల రమణాకర్, వడ్ల నర్సింహచారి పాల్గొన్నారు.

బిసి బిల్లుపై కాంగ్రెస్ కట్టుబడి ఉంది...
-ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, ఇందులోభాగంగానే హైకోర్టు, సుప్రీం కోర్టులో కాంగ్రెస్‌ప్రభుత్వం తరపున న్యాయవాదులు పోరాటం చేస్తున్నట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. రాష్ట్ర బంద్‌లోభాగంగా గజ్వేల్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధానకార్యదర్శి నక్కరాములుగౌడ్, మజీద్‌కమిటీ అధ్యక్షుడు మతీన్, మాజీ కౌన్సిలర్ సమీర్, నక్క రేగొండ, సుకేందర్‌రెడ్డి, గాడిపల్లి శ్రీను, గుండు లక్ష్మణ్, జహీర్, శివులు, దప్పు గణేష్, బాలు, నాగరాజు, అజీం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కట్టా రాంచంద్రారెడ్డి అంత్యక్రియలు

-తీగలకుంటపల్లిలో అంతిమయాత్రకు హాజరైన జనం
-రాజకీయ పార్టీల నేతల నివాళులు

కట్టా రాంచంద్రారెడ్డికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కోహెడ, అక్టోబరు 18, ప్రభాతవార్త:
మావోయిస్టుపార్టీ కేంద్రకమిటీసభ్యులు కట్టా రాంచంద్రారెడ్డి అంత్యక్రియలు కోహెడ మండలం తీగులకుంటపల్లి గ్రామంలో శనివారం ముగిశాయి. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో గతనెల 22న పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన రాంచంద్రారెడ్డి మృతదేహాన్ని కడసారి చూసేందుకు పలు విప్లవ, ప్రజా, పౌరహక్కుల సంఘాలు, రాజకీయ పార్టీల నేతలతో పాటు పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. శుక్రవారం ఛత్తీష్‌గఢ్ నుంచి అంబులెన్స్‌లో రాంచంద్రారెడ్డి మృతదేహాన్ని తీసుకొని బయలుదేరిన కుమారుడు రాజచంద్ర శనివారం ఉదయం స్వగ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో ఆయనన ఇంటి వద్ద మృతదేహాన్ని చూసి తండ్రితో పాటు భార్య, కూతురు, గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రముఖ రచయిత డాక్టర్ నందిని సిధారెడ్డి మృతదేహం సందర్శించి నివాళులర్పించారు. కళాకారుల డప్పుడచప్పుళ్లు, విప్లవకారులు, ప్రజాసంఘాలనేతల ఆట పాటలు, నినాదాలతో రాంచంద్రారెడ్డి అంతిమయాత్ర సాగింది. గ్రామంలో ఊరేగింపుగా గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమి వద్ద పూడ్చిపెట్టారు. మావోయిస్టు నేత రాంచంద్రారెడ్డి అలియాస్ కోసాను పోలీసులే పట్టుకొని చిత్రహింసతలు పెట్టి హత్య చేశారంటూ కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు.

ప్రశాంతంగా ముగిసిన బంద్

చిన్నకోడూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

కొమురవెల్లి/నంగునూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
బిసి జెఏసి రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా మండలంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంతో పాటు ప్రధాన గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ మెరుగు కృష్ణ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిసి సంఘం నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, బొచ్చు ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బిసి జెఏసి బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొంది. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పచ్చిమడ్ల స్వామిగౌడ్, భీమునిపల్లి కరుణాకర్, గొల్లపల్లి కిష్టయ్య, పడిగారి మల్లేశం, ముత్యం నర్సింలుగౌడ్, మెరుగు కృష్ణగౌడ్, శ్రీధర్, అంజనేయులు, శ్రీకాంత్, మహేష్, భానుచందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నంగునూర్‌లో...
బిసి బంద్ మండలంలో విజయవంతంగా ముగిసింది. మండలంలోని పాలమాకుల, బద్దిపడగ, నంగునూర్, గట్లమల్యాల, నర్మెట తదితర గ్రామాల్లో దుకాణాలు, హోటళ్లు స్వచ్ఛంగా మూసి వేసి బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బంద్ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపాయి.

చిన్నకోడూరులో...
బిసి జెఏసి ఇచ్చిన బంద్ పిలుపు చిన్నకోడూరు ప్రశాంతంగా విజయవంతంగా ముగిసింది. బంద్ బిఆర్ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించి దుకాణాలను బంద్ చేయించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాముని శ్రీనివాస్, ములకల కనకరాజు, సదానందంగౌడ్, జంగిటి శ్రీనివాస్, మేడికాయల వెంకటేశం, కిసర పాపయ్య, ఇట్టమైన శ్రీనివాస్, కుంటయ్య, పానుగంటి రమేష్,బంక పోచయ్య, బాలయ్య, నారాయణ, స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బంద్‌లో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పరశురాములు, రాజేష్, పాకాల భూపతిరెడ్డి, ప్రశాంత్, ఎం.డి.సలీం, బత్తిని గణేష్, గొట్టిపర్తి చందు, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, అనిల్, కనకయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని

గజ్వేల్ టౌన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ముట్రాజ్‌పల్లి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని లావణ్య రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వన్నెసా తెలిపారు. ఇటీవల ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన అండర్-17 వాలీబాల్ మండల, జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని లావణ్యను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలి

రైతు సదస్సులో మాట్లాడుతున్న ఏఓ వసంతరావు

జగదేవ్‌పూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
జగదేవ్‌పూర్ మండలంలోని అలిరాజపేట గ్రామంలో కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహనసదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలవ్యవసాయాధికారి యు. వసంతరావు హాజరై మాట్లాడుతూ వర్షాకాలంలో పత్తి సాగు ఆశాజనకంగా లేక రైతులు యాసంగిలో శనగ పంట సాగుకు మొగ్గు చూపుతున్నారని, శనగ పంటలో పలు యాజమాన్యపద్ధతులను పాటించి పంటలను సాగు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పత్తి పండించిన రైతులు పత్తిని విక్రయించుకోవడానికి కపాస్ కిసాన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ఆర్ఎం ప్రసాద్ మాట్లాడుతూ వివిధ పంటలలో వచ్చే పోషక లోపాల గురించి వివరించారు. రసాయన ఎరువులతో పాటు రైతులు సేంద్రీయ ఎరువులను వాడాలని నానో డిఏపి, నానో యూరియా వాడడం వల్ల రైతులకు బరువు మోత తగ్గి ఖర్చు తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ కంపెనీ సిబ్బంది శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణాధికారి సాయిప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

చిలిపిచెడ్‌లో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

చిలిపిచెడ్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన చిలిపిచెడ్ గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకత్వంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. మండల బీఆర్ఎస్ బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసంచేస్తున్నాయని తీవ్రవిమర్శలు చేశారు. నిరసనలో భాగంగా మండల కేంద్రమైన చౌరస్తా వద్ద జోగిపేట్, నర్సాపూర్ రహదారిపై ఆందోళన చేపట్టారు. మరియు మండలంలో బంద్ నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బీసీలపై నిజమైన ప్రేమ లేదని ఎద్దేవా చేశారు. ఆయన ప్రభుత్వాలు తక్షణమే బీసీలకు న్యాయం చేయాలని మరియు రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి

-మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేస్తున్న మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ టౌన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్ శివాజీనగర్, ప్రేమ్ నగర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు, కెసిఆర్ కిట్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లవంటి కార్యక్రమాలు ప్రజలజీవితాలను మార్చాయన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీనాయకులు రమేష్‌గౌడ్, బీమప్ప, నిజామొద్దీన్, చందుగౌడ్, శ్రీనివాస్, దారసింగ్, ఆనంద్ పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర కాలనీలో విద్యుత్ వైర్‌లను
సరిచేసిన విద్యుత్ సిబ్బంది

నర్సాపూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీవెంకటేశ్వరకాలనీలో వేలాడుతున్న విద్యుత్ వైర్లను శనివారం విద్యుత్ కాంట్రాక్టర్ స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది సరిచేశారు. ఈకాలనీలో విద్యుత్‌వైర్లు క్రిందకు వేలాడుతుండటంతో కాలనీ వాసులకు ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితులు. చోటు చేసుకున్నాయి. కాలనీవాసులు భయాందోళనలతో గడిపారు. కాలనీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డితోపాటు కమిటీసభ్యులు నర్సాపూర్ విద్యుత్‌శాఖ ఏడిఈ రమణరెడ్డిని పలుమార్లు కలిసి కాలనీలో వేలాడుతున్న వైర్‌లను సరిచేయాలని వినతిచేశారు. ఈ మేరకు స్పందించిన విద్యుత్ ఏడిఈ రమణారెడ్డి విద్యుత్ కాంట్రాక్టర్ స్వామికి ఆదేశాలు ఇవ్వగా సిబ్బందితో కాలనీలో విద్యుత్‌వైర్లను సరిచేయించారు. ఈసందర్భంగా కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

చట్ పూజకి కావాల్సిన ఏర్పాట్లు చేయండి

-మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందచేసిన బిజెపి నాయకులు

జిన్నారం, అక్టోబరు 18, ప్రభాతవార్త:
బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో బీహార్, ఒడిస్సా ఇతర ఉత్తర భారతదేశ ప్రాంత ప్రజలు ఎంతో పవిత్రంగా జరిపే చట్ పూజకి కావాల్సిన ఏర్పాట్లు చేయవలసిందిగా బొల్లారం మున్సిపల్ కమీషనర్ బి.కిషన్‌కి బీజేపీ నాయకులు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారి, అఖిల్, ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పోలీసు ఠాణాను తనిఖీ చేసిన డిఎస్‌పి

మనూర్ పోలీసు ఠాణాను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి

మనూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన మనూర్‌లోని పోలీసు ఠాణాను వార్షిక తనిఖీలో భాగంగా శనివారం డిఎస్‌పి వెంకటరెడ్డి పరిశీలించారు. పోలీసు ఠాణాలోని రికార్డులను డిఎస్‌పి పరిశీలించి పోలీసులకు పలు సూచనలు చేశారు. విధి నిర్వాహణ సక్రమంగా నిర్వహించాలని, ఠాణాకు చేరుకునే ఫిర్యాదు దారులతో మర్యాదగా మసులుకోవాలని సూచించారు. పిటీషనర్లకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని వివరించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దొంగ సొత్తును కొనుగోలు చేయొద్దు

-స్క్రాప్ దుకాణదారులకు సిఐ ఆదేశం

స్క్రాప్ దుకాణదారులకు సూచనలు చేస్తున్న సిఐ శివలింగం

జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
దొంగతనంగా తీసుకువచ్చి స్క్రాప్‌ను కొనుగోలు చేయవద్దని, దొంగ సొత్తును తెచ్చిన వారి వివరాలను పోలీసులకు అందచేయాలి పట్టణ సిఐ శివలింగం ఆదేశించారు. శనివారం పట్టణంలోని స్క్రాప్‌దుకాణాల నిర్వాహకులతో (45మందితో) సిఐ ప్రత్యేకంగా సమావేశం అయి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ శివలింగం, పట్టణ ఎస్ఐలు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు తమ వద్దకు వచ్చి స్క్రాప్‌ను అమ్మేందుకు యత్నిస్తే వారి ఐడ ప్రూప్‌ను పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దొంగసొత్తును తెచ్చిన వారి ఐడి వివరాలను విధిగా తీసుకుని తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వాహనాలు, ఆటో,బైక్‌లు,ఇతర విలువైన వస్తువులు ఎలాంటి ఆదారాలు చూపించకుంటే వాటి వివరాలను తెలపాలని దుకానాల యజమానులను ఆదేశించారు. స్క్రాప్ దుకాణాల్లో సిసి టీవిలను ఏర్పాటు చేసుకోవాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు.

మంచి కోసం మార్పు ఎంతో అవసరం

-రామకోటి రామరాజు

ఆవాలతో చిత్రించిన కుర్చీ చిత్రాన్ని అందజేస్తున్న రామరాజు

గజ్వేల్ టౌన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం జరుగనుండగా ఎన్నికల్లో అధ్యక్షపదవిలో నిలబడ్డ విశ్రాంత ఉపాధ్యాయుడు, సమాజ సేవకుడు బొలిబత్తుల దేవదాసుకు కేటాయించిన కుర్చీ చిత్రాన్ని రామకోటి రామరాజు ఆవాలతో అద్భుతంగా చిత్రించి శనివారం వారికి అందజేశారు. ఈసందర్భంగా రామరాజు మాట్లాడుతూ బొలిబత్తుల దేవదాసు సేవలు సమాజానికి, యువతకు అవసరమన్నారు. పద్మశాలి కులస్తులు కుర్చీగుర్తుకు ఓటువేసి వారినిగెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలికులసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా బంద్ విజయవంతం..



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

గుమ్మడిదల, అక్టోబరు 18, ప్రభాతవార్త:
రాష్ట్ర బిసి సంఘాల పిలుపు మేరకు గుమ్మడిదల మండలం కాంగ్రెస్, సిపి(ఐ)ఎం, సిపిఐ, బిఆర్ఎస్ పార్

నల్లపోచమ్మను దర్శించుకున్న కార్పొరేటర్ జగన్

మనూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

మండలపరిధిలోని బోరంచగ్రామంలో కొలువున్న శ్రీనల్లపోచమ్మ ఆలయాన్ని శుక్రవారం జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కోలుకుల జగన్ నాయకులు విఠల్‌ముదిరాజ్, సాయిలుయాదవ్, మల్లేష్, సంపత్‌రెడ్డి, గుడిమే హన్మంతులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కార్పొరేటర్ మిత్రబృందానికి అర్చకులు ఆలయమర్యాదలతో స్వాగతంపలికి ఆలయంలో వేదమంత్రాలు వల్లిస్తుండగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

పురాతన ఆలయాల పరిరక్షణకు కృషిచేయాలి

పీఠాధిపతులను సత్కరిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

సనాతన ధర్మాన్ని కాపాడడమే లక్ష్యంగా..ఆలయాల పరిరక్షణకు దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్, విశ్వమానవ ధర్మప్రచారం ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమపీఠాధిపతులు 1008 వైరాగ్యశిఖామణి అవధూత గిరిమహారాజ్, మహామండలేశ్వర్ 1008 డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానంద గిరిమహారాజ్ తెలిపారు. శనివారం తెలంగాణరాష్ట్రంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానాన్ని వారు సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు, వేద పాఠశాల విద్యార్థులచే వేదమంత్రాల నడుమ ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. పీఠాధిపతుల రాక సందర్భంగా దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లుచేశారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ఉన్న పురాతన ఆలయాల పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగాసత్కరించారు. కార్యక్రమంలో దేవాలయ అధికారులు, ప్రధాన అర్చకులు, అర్చకులు బుద్ధి శ్రీనివాస్, మహాదేవుని మల్లికార్జున్, మల్లయ్యస్వామి, సూర్యకుమార్, చిన్న మల్లికార్జున్, రవికుమార్, భాస్కర్, వినయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ నర్సింలు, లక్ష్మీరాజ్యం, విజయ్‌కుమార్, కొండ శ్రీనివాస్, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

ఊరిస్తున్న ప్రభుత్వాలు.. తన్నుకు పోతున్న ప్రైవేటు వ్యాపారస్థులు

-సోయాబీన్ ధరలు లేక అల్లాడుతున్న రైతులు

కంగ్టి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

కంగ్టి మండలంలోని ఆయాగ్రామాలలో సుమారు 6500ఎకరాల్లో సోయాబీన్ పంటను రైతులు సాగుచేశారు. మండలంలోని నేలలు (భూమి) సోయాబీన్ పంటకు మాత్రమే అనుకూలంగా ఉందని, ఇదితప్ప వేరే మార్గంలేదని రైతులు నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వం నిర్దేశిత ధర రూ. 5300కు కొనుగోలుచేస్తుందని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో రైతులు నిరాశచెందుతున్నారు. ఆరుగాలం శ్రమించిన పంటకు సరైన ధర ప్రయివేట్ వ్యాపారస్థులు రూ. 3000నుండి రూ.4000వరకు మాత్రమే కొనుగోలుచేస్తున్నారని వాపోతున్నారు. మాబతుకులు మారేదెప్పుడని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాదిలో అధికవర్షాలు కురవడంవల్ల పంట దెబ్బతిని దిగుబడి ఆశించినంత రాలేదని దిగాలుచెందారు. పంటలు కోతకొచ్చి రెండు వారాలయింది. కొందరు పంటరాశులు కూడా చేశారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతుధర మార్కెట్ కొనుగోలు కేంద్రం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. అలాగే కంగ్టిలో మార్కెట్‌యార్డు గిడ్డంగి గోదాం కోట్లు వెచ్చించి నిర్మించారు. కానీ ఇక్కడి రైతులకు ఏమాత్రం ఉపయోగానికి నోచుకోకుండా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదనతో తెలిపారు. అందుబాటులో మార్కెట్ గోదాం ఉండి కూడా ఇతరత్రా మండలంలోని మార్కెట్ సుమారు 60 కిలోమీటర్లు దూరాన్నివెళ్లి అమ్మిన సంఘటనలు ఉన్నాయని నిరాశ చెందుతున్నారు, ప్రభుత్వం స్పందించి, రైతులకు అందుబాటులో కంగ్టిలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు.

కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ తప్పనిసరి

-రైతులతో మండల వ్యవసాయ అధికారి రాజేష్

అల్లాదుర్గం, అక్టోబరు 18, ప్రభతవార్త:

పత్తి పంటను సాగు చేసిన రైతులు తమ పత్తి పంటను అమ్ముకునేందుకు సిసిఐ మద్దతు ధర పొందేందుకు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాల్సిన ఉంటుందని మండల వ్యవసాయ అధికారి రాజేష్‌కుమార్ మండలరైతులకు సూచించారు. పత్తిపంటను సాగుచేసిన ప్రతి రైతు తమ ఫోన్‌లో కపాస్ కిసాన్‌యాప్‌ను డైన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. యాప్‌లో స్లాట్‌ను బుక్‌చేసుకుంటేనే తమపత్తిని అమ్ముకునే వీలు ఉంటుందన్నారు. తమ క్లస్టర్ ఏఈఓ వద్ద ఇంతవరకు వ్యవసాయశాఖలో రిజిస్టర్ అయిన ఫోన్ నంబరు మారితే కొత్త నంబరును మార్చుకోవాలని, విధిగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి నవీన్‌కుమార్, రెడ్డిపల్లిగ్రామ రైతులు పాల్గొన్నారు.

పుల్‌కల్‌లో బిసి బంద్ సంపూర్ణం

అంబేద్కర్‌విగ్రహానికి వినతిపత్రం అందచేస్తున్న బిసిసంఘం నాయకులు

పుల్‌కల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర బిసి జేఎసి పిలుపు మేరకు శనివారం మండల కేంద్రమైన పుల్‌కల్‌లో మండల బిసి సంఘం అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. మనమెంతో మన కంత నినాదంతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ సాధన ఉద్యమస్ఫూర్తితో బిసిలు పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో బిసిసంఘం నాయకులు బోయిని శ్రీనివాస్, ఆత్మకూర్ రవీందర్, ఇందూరి మోహన్,హరీష్, మహిపాల్, రాజారామ్, కిరణ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల అమలుకై అఖిలపక్షం బంద్...

ర్యాలీ దృశ్యం

పాపన్నపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో అఖిలపక్ష నాయకులు పలు వ్యాపార సంస్థలను మూసి వేయించారు. అధికారపార్టీ నాయకులతోపాటు టిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మూకుమ్మడిగా ర్యాలీనిర్వహిస్తూ గ్రామ ప్రధానరహదారి నుండి బయలుదేరి వీధుల గుండా నినాదాలు చేస్తూ దుకాణాలను మూసి వేయించారు. వివిధ పార్టీలకు సంబంధించిన బిసినాయకులు మాత్రమే బందులో పాల్గొనడం కొసమెరుపు. అనంతరం తవహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతాచర్యలు చేపట్టారు.

విజయవంతంగా ముగిసిన బిసి జెఎసి బంద్

భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న నేతలు

వెల్దుర్తిలో బిసిబంద్‌లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్‌లో బైక్ ర్యాలీ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

బిసి రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ బిసి జెఎసి ఇచ్చిన బంద్ పిలుపు లోభాగంగా బంద్ విజయవంతంగా ముగిసింది. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్ పట్టణాలలో అన్ని రాజకీయపార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా, ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివచ్చి బంద్‌లో పాల్గొన్నారు. బంద్‌తో జిల్లాలోని ప్రధాన పట్టణాలలో, మండలకేంద్రాలలో జనజీవనం స్తంభించిపోయింది. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్,హుస్నాబాద్, దుబ్బాక ఆర్టీసిడిపోల ఎదుట అన్నిపార్టీలనాయకులు పెద్దయెత్తున తరలివచ్చి బైటాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఆర్టీసిబస్సులు నిలిచిపోవడంతో బస్టాండ్లు నిర్మానుష్యంగా మారిపోవడంతోపాటు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, దుకాణాలను, విద్యాసంస్థలు స్వచ్ఛందంగామూసి బంద్‌లోపాల్గొన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట పట్టణంలో బిసి జెఎసి ఇచ్చిన బంద్ విజయవంతంగా ముగిసింది. అన్నిపార్టీల నాయకులు, బిసిసంఘాలనేతలు, ఎమ్మార్పీఎస్‌నాయకులు ఆర్టీసిడిపో ఎదుట బైటాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అనంతరం పాత బస్టాండు సమీపంలో బంద్ ఫర్ జస్టిస్ పేరిట నిరసన వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ...

బిసి జెఎసి ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి బైక్ ర్యాలీగా బయలుదేరారు. కార్యక్రమంలో పూజల హరికృష్ణ, ఎం.డి.ఇమామ్(అత్తు), బొమ్మల యాదగిరి, రాజనర్సు, గుండు భూపేష్, మంద పవన్, మామిడ్ల అయిలయ్య, వర్మ, శ్రీహరియాదవ్ పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో...

జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

శనివారం జహీరాబాద్ పట్టణంలోబిసి సంఘాల జెఎసి నాయకుల ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణంగా ప్రశాంతంగా ముగిసింది. బంద్‌లో అన్నిరాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని జాతీయ రహదారిపైగల అంబేద్కర్‌విగ్రహానికి బిసిసంఘంనాయకులు వినతి పత్రం అందచేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకుని మెమోరాండం అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, మండల అధ్యక్షులు నర్సింలు, ఝరాసంగం మండల అధ్యక్షులు వెంకటేశం పాల్గొన్నారు.

వెల్దుర్తి మండలంలో...

వెల్దుర్తి అక్టోబరు 18, ప్రభాతవార్త:

ఉమ్మడి వెల్దుర్తి మండలంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా ముగిసింది. ఉదయం నుండి వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. టిఆర్ఎస్ మండల పార్టీ నేతలు ప్రధాన రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు, టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్ హెచ్ 1:ధర్నాలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు

హత్నూరలో...

హత్నూర, అక్టోబరు 18, ప్రభాతవార్త:

రాష్ట్రబంద్‌లోభాగంగా హత్నూర మండలంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగాముగిసింది. మండలంలోని వివిధ గ్రామాలకుచెందిన రాజకీయ, వివిధసంఘాల నాయకులు దౌల్తాబాద్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించి తమ నిరసనను తెలిపి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిసి సంఘాల నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హత్నూర పోలీసులు అవసరమైన ముందస్తుచర్యలు తీసుకున్నారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

నర్సాపూర్‌లో బిసి బంద్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ బందు ప్రశాంతంగా జరగక పట్టణంలోని వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీసీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు వేరువేరుగా బంద్‌లో పాల్గొని బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిసి ఐక్యవేదిక కన్వీనర్ దిగంబర్‌రావు ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యాపార సంస్థలనుమూసివేయించారు. ఆంజనేయులుగౌడ్, ఆవుల రాజిరెడ్డి, తదదితరులు, దుర్గాప్పగారి అశోక్‌గౌడ్‌తోపాటు సత్యంగౌడ్, పంబలబిక్షపతి, భోగశేఖర్, రింగులప్రసాద్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ఏది...!?

-ఒక్కరోజుకే పెచ్చుల్లా ఊడిపోతున్న రామవరం టు హుస్నాబాద్ రోడ్డు

-కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకుల డిమాండ్

పెచ్చుల్లా లేచిన రోడ్డును పరిశీలిస్తున్న వీరాచారి

అక్కన్నపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:

రామవరం నుండి హుస్నాబాద్ వరకు ఇటీవల మంజూరైన డబుల్ రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత పాటించడం లేదని బిజెపి సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి ఆరోపించారు. శనివారం రోడ్డు పనులను గౌరవెల్లి గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. శుక్రవారం వేసిన రోడ్డుపనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతపాటించక పోవడంతో వేసినరోడ్డు పెచ్చుల్లా లేచి ఉండడాన్ని సుదీర్ఘంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామవరం నుండి హుస్నాబాద్ వరకు ఉన్న గ్రామాల చిరకాల వాంఛ అయిన ఈ డబుల్ రోడ్డు పనులను హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో శంకుస్థాపనచేసి పనులు ప్రారంభించారని మొత్తం 18 కిలోమీటర్ల రోడ్డు పని జరుగుతుండగా అందులో గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబందించిన కాంట్రాక్టర్ దాదాపు ఆరు, ఏడు కిలోమీటర్ల రోడ్డు నాణ్యతతోనే పోశారని అయితే మిగతారోడ్డు పనుల కాంట్రాక్టు దక్కించుకున్న ప్రస్తుత కాంట్రాక్టర్ పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఈ విషయంలో అధికారులు వెంటనే స్పందించి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంతోపాటు రోడ్డుపనులు సక్రమంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్థులు, పార్టీశ్రేణులతో ఆర్అండ్‌బి కార్యాలయాన్ని

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

-జిల్లా మహిళా సంక్షేమ అధికారి, జాగృతి కమిటీ మెంబర్ హేమభార్గవి

నర్సాపూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

మహిళలు సామాజికపరంగా ఆర్థిక పరంగా అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లామహిళా సంక్షేమ అధికారి, జాగృతికమిటీ మెంబర్ హేమభార్గవి, మండల్ లీగల్‌సర్వీస్ లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ స్వరూపరాణిలు పేర్కొన్నారు. జాతీయ రాష్ట్ర మెదక్ జిల్లా న్యాయసేవ అధికారసంస్థ నర్సాపూర్ మండల్ లీగల్‌సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమంతపూర్‌లో అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా సంక్షేమ అధికారి జాగృతి కమిటీ మెంబర్ హేమభార్గవి, మండల్ లీగల్ సర్వీస్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ స్వరూపరాణిలు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ కోఆర్డినేటర్ సంతోష, రమేష్, పారామెడికల్ సఖి లక్ష్మీ , మెప్మా ఆర్పీలు, డ్వాక్రా సభ్యులు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో ప్రశాంతంగా కొనసాగిన బంద్

-ఆర్టీసీ బస్సును అడ్డుకున్న నాయకులు

చౌరస్తాలో టైర్లకు నిప్పంటించి నిరసన తెలుపుతున్న నాయకులు

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

హుస్నాబాద్‌లో బిసిసంఘాల ఆధ్వర్యంలో శనివారం బంద్ ప్రశాంతంగా కొనసాగింది. బంద్ నేపథ్యంలో హనుమకొండ నుండి హుస్నాబాద్ మీదుగా సంగారెడ్డి వెళ్తున్న ఆర్టీసీ బస్సును బిసి సంఘాల నాయకులు అడ్డుకొని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌తో వాగ్వాదానికి దిగారు. చివరకు పోలీసుల జోక్యంతో బస్సును వదిలిపెట్టారు. హుస్నాబాద్ డిపో బస్సులు బయటికిరాకుండా బస్ డిపో ఎదుట నాయకులు నిరసనతెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టైర్‌కునిప్పటించి, దుకాణాలను తెరుచుకోనీయకుండా షెట్టర్లను మూయించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగ సవరణచేసి 9వ షెడ్యూల్లో చేర్చాలని సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో బిసి సంఘాల నిరసనలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిసి బంద్

జహీరాబాద్‌లో డిపోకు పరిమితమైన ఆర్టీసి బస్సులు

జహీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఓను హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని అతిథిగృహం నుంచి ర్యాలీగా బయలుదేరి జాతీయ రహదారి గుండా తిరుగాడుతూ వ్యాపార సముదాయాలను మూయిస్తూ బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బంద్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా చేసిన హామి మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసిలకు రిజర్వేషన్ల అమలుకు శాసనసభలో అన్నిపార్టీలతో తీర్మానం చేయించి గవర్నర్‌కు, కేంద్ర ప్రభుత్వానికి పంపినా గవర్నర్, కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూలపవనాలు రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బిసి నాయకులు ఎంజి రాములుయాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖండెం నర్సింలు, యూత్‌కాంగ్రెస్ జిల్లాకన్వీనర్ నరేష్‌గౌడ్,మాజీ వైస్ చైర్మన్ ఎండి ఖాజామియా, మాజీ కౌన్సిలర్లు బెజుగం సతీష్,రాజశేఖర్, నాయకులుగౌని శివకుమార్,మోహిజ్ తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకోని దుకాణాలు

-మెదక్ పట్టణంలో బంద్ సంపూర్ణం

బోసిపోయిన రోడ్లు

మెదక్ టౌన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

బిసి సంఘాల అధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రబంద్ మెదక్ పట్టణంలో కొనసాగుతోంది. తెల్లవారుజామున నాలుగుగంటలనుంచి బిసి సంఘాల నేతలు రోడ్డెక్కారు. పట్టణంలోని ఆర్టీసీ బస్సుడిపో ఎదుట బైఠాయించి, బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెట్రోల్ బంకులు, ప్రైవేట్ విద్యాసంస్థలు, కూరగాయల మార్కెట్‌సైతం స్వచ్ఛందంగా మూసివేసి, బంద్‌కు సహకరిస్తున్నారు. బిసి నాయకులు మాట్లాడుతూ బిసి జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, బిసిలకు 42శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు పార్టీలకతీతంగా పోరాడతామన్నారు. బిసిల రిజర్వేషన్ కోసం దశాబ్దాలుగా పోరాటాలుచేస్తున్నామన్నారు. ఇప్పటికైనా రిజర్వేషన్లు కల్పించాలని, లేనియెడల భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయడానికి కూడా వెనకాడబోమన్నారు. బంద్ కొనసాగుతుండటంతో పట్టణం నిర్మానుష్యంగా మారింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నేతలు, ఉద్యోగ సంఘాల నాయకులు, బిసి సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున బంద్‌లో పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో బిసి బంద్ ప్రశాంతం

సిర్గాపూర్‌లో బిసి బంద్‌లో పాల్గొన్న బిసి సంఘం నాయకులు

సిర్గాపూర్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో శనివారి బిసి బంద్ సంపూర్ణంగా ప్రశాంతంగా ముగిసింది. గ్రామాల్లోని వ్యాపార సముదాయాలు, విద్యా సంస్థలన బంద్ చేసి బిసి బంద్‌కు మద్దతు పలికారు. బంద్ కార్యక్రమం బిఆర్ఎస్‌వి నియోజకవర్గ ఆధ్యక్షులు కిరణ్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో కొనసాగింది.

బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిలు రెండూ వ్యతిరేకమే!

జోగిపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని బిసిలను మోసంచేసే కుట్రలోభాగంగానే కాంగ్రెస్‌ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు అంటూ చట్టబద్ధతలేని జివోను తీసుకొచ్చిందని మాజీ జడ్పివిప్ నారాయణ, సీనియర్ బిఆర్స్ నాయకులు లింగాగౌడ్‌లు ఆరోపించారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లకోసం రాష్ట్రవ్యాప్తంగా శనివవారం చేపట్టిన బంద్ జోగిపేటలో సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టనంలో ర్యాలీ నిర్వహించి, బంద్‌కు సహకరించాలని కోరారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసిల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధిలేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసిలను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం పొందిన బిసి రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ వద్ద ఆమోదించకపోవటం శోచనీయం అన్నారు. ఇప్పటికైన రాష్ట్రప్రభుత్వం బిసి రిజర్వేషన్లకోసం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డి.బి.నాగభూషణం, చాపల వెంకటేశం, నాగరత్నంగౌడ్, బీర్ల శంకర్, మహేష్ యాదవ్, ఖాజాపాష పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లాలో బిసి బంద్ ప్రశాంతం

-స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బిసిల పట్టు

-డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు



బంద్ సందర్భంగా కాంగ్రెస్ చేపట్టిన దీక్షలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 18, ప్రభాతవార్త: స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో శనివారం చేపట్టిన బంద్ సంగారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. బిసి సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు జిల్లావ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజారవాణావ్యవస్థ పూర్తిగానిలిచిపోగా, వ్యాపార, వాణిజ్యకార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ తాత్కాలికంగా మూసివేశారు. బంద్‌లో భాగంగా బిసి సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు తెల్లవారుజామున నుంచే ఆర్టీసీ డిపోల ఎదుట బైఠాయించి నిరసనలకు దిగారు. దీంతో బస్సులు డిపోలనుంచి బయటకు రాలేదు. బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లాకేంద్రమైన సంగారెడ్డిలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధంచేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ బిఆర్ఎస్‌తోపాటు ఇతర రాజకీయ పక్షాలు, వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. దీంతో జిల్లాలో దుకాణాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రవాణా సౌకర్యం లేకపోవ